## క్షుద్రపూజలు చేస్తానంటూ బెదిరింపులు

### నిందితుడిపై కేసు

బంజారాహిల్స్, ఏప్రిల్ 19: పూజలు చేయిస్తానంటూ లక్షలాది రూపాయలు వసూలు చేయడంతో పాటు క్షుద్రపూజల పేరుతో బెదిరిరిస్తున్న ఓ వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం. 14లో నివాసముంటున్న సుందర్‌రాజ్ కుటుంబానికి కర్నూల్‌కు చెందిన పండిత్ రాజు అలియాస్ జగ్గుల రాజు పరిచయమయ్యాడు. సుందర్‌రాజ్ తల్లికి మాయమాటలు చెప్పి పూజలు, శాంతి, దోషనివారణ పేరుతో రెండేళ్లగా లక్షలాది రూపాయలు వసూలు చేశాడు. ఇటీవల ఈ విషయాన్ని తెలుసుకున్న సుందర్‌రాజ్ గట్టిగా నిలదీసి, డబ్బులు వెనక్కి ఇవ్వాలని పండిత్ రాజును కోరగా.. మీ కుటుంబంపై క్షుద్రపూజలు చేస్తానని, తల్లీ కొడుకులను నాశనం చేస్తానని బెదిరించాడు. అన్నట్టుగానే ఏడాది కాలంగా ఆర్థికంగా ఇబ్బందుల్లోకి జారుకున్నామని, తన తల్లి ఆరోగ్యం కూడా బాగు లేదని, ఇందుకు కారణమైన పండిత్ రాజుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితుడు సుందర్‌రాజ్ శుక్రవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

## పైశాచిక ఆనందం పొందేందుకే..

- స్టోర్ల అద్దాలు ధ్వంసం
- కాటాపుల్ట్‌తో 18 స్టోర్ల అద్దాలు ధ్వంసం
- నిందితులను అరెస్టు చేసిన పోలీసులు




మహ్మద్ అబ్దుల్ అమీర్, హుస్సేన్ రిజ్వీ



కాటాపుల్ట్

బంజారాహిల్స్, ఏప్రిల్ 19: కారులో ప్రయాణిస్తూ రోడ్డుపై కనిపించిన స్టోర్స్ అద్దాలను ధ్వంసం చేస్తూ.. పైశాచిక ఆనందం పొందుతున్న ఘటనల్లో ఇద్దరు నిందితులను బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. బంజారాహిల్స్ ఏసీపీ సామల వెంకట్‌రెడ్డి కథనం ప్రకారం.. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ల పరిధిలోని ప్రధాన రోడ్లపై ఉన్న స్టోర్స్, రెస్టారెంట్స్ తదితర వ్యాపార సంస్థలకు చెందిన అద్దాలు ధ్వంసమవుతున్న విషయం తెలిసిందే. గుర్తు తెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే అద్దాలు ధ్వంసం చేస్తున్నారంటూ.. ఆయా షాపుల నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 8 స్టోర్స్‌ల అద్దాలు ధ్వంసమైన విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించారు. మొత్తం 18 స్టోర్లకు చెందిన అద్దాలు పగిలినట్లు గుర్తించిన పోలీసులు.. ఆయా ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. గత నెల 20 నుంచి ఈ నెల 4 వరకు వివిధ సమయాల్లో అద్దాలు ధ్వంసమైనట్లు దర్యాప్తులో తేలింది. ఆ సమయాల్లో రోడ్డుపై వెళ్లిన వాహనాలను సీసీ కెమెరాల్లో పరిశీలించారు. అన్ని సమయాల్లోనూ ఓ మహేంద్ర జైలో కారు సదరు షాపుల ముందు నుంచి వెళ్లినట్లు బంజారాహిల్స్ ఎస్ఐ రమేశ్ గుర్తించారు. దీంతో కారును స్వాధీనం చేసుకున్నారు. మౌలాలిలోని బాగ్ హైదరీకి చెందిన కారు డ్రైవర్ సయ్యద్ మహబూబ్ హుస్సేన్ రిజ్వీ (47)ని ప్రశ్నించగా.. అసలు విషయం బయటపడింది.

కారు డ్రైవర్ రిజ్వీ ఓ సాఫ్ట్‌వేర్ సంస్థకు చెందిన ఉద్యోగులను తీసుకువెళ్తుంటాడు. ఆ కారులో అప్పుడప్పుడు రిజ్వీతో పాటు అదే సంస్థలో కారు డ్రైవర్‌గా పని చేసే అంబర్‌పేటకు చెందిన మహ్మద్ అబ్దుల్ కూడా (30) ప్రయాణిస్తుంటాడు. అబ్దుల్ అమీర్ కారులో ప్రయాణిస్తున్న సమయంలో కారులో నుంచే కాటాపుల్ట్ (గులేర్) లో గులకరాళ్లు పెట్టి.. గురిచూసి రోడ్డుకు పక్కనే ఉండే స్టోర్స్ అద్దాలు ధ్వంసం చేసిన విషయం బయటపడింది. ఇలాంటి ఘటనలు వరుసగా జరగడం, ఫిర్యాదులు రావడంలో పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. ఈ దాడులపై ఐపీసీ 308 రెడ్‌విత్ 34 సెక్షన్ కింద కేసులు నమోదు చేసిన పోలీసులు నిందితులను శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. అద్దాలు పగలగొట్టడం ద్వారా పైశాచిక ఆనందం పొందడమే తన లక్ష్యమని నిందితుడు అబ్దుల్ అమీర్ తెలిపారు. 18 స్టోర్ల అద్దాలు పగలగొట్టినట్లు నిందితుడు అంగీకరించాడు. కేసును అత్యంత చాకచక్యంగా ఛేదించిన డీఐ బషీర్ అహ్మద్, ఎస్ఐ కె.రమేశ్‌ను ఏసీపీ వెంకట్‌రెడ్డి అభినందించారు.



శుక్రవారం చిలుకూరు బాలాజీ ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు..



గరుడ ప్రసాదం పంపిణీ చేస్తున్న పూజారులు

# చిలుకూరుకు పోటెత్తిన భక్తులు

## భక్తుల రద్దీని ఊహించని పోలీసులు.. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

సిటీబ్యూరో, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ)/మొయినాబాద్: ఉదయం 8 గంటలయ్యిందంటే.. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఐటీ కారిడార్, పరిసర ప్రాంతాల రహదారులన్నీ వాహనాలతో నిండిపోతాయి. వాహనదారులు ఆ ట్రాఫిక్‌లో ఉక్కిరి బిక్కిరి అవుతుంటారు. ములిగే నక్కపై తాటి పండు.. అన్న చందంగా శుక్రవారం అప్పా జంక్షన్ పరిసరాలు, ఔటర్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ – బీజాపూర్ జాతీయ రహదారిపై 9 గంటల పాటు ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. దీంతో కిలోమీటర్ల మేర వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ట్రాఫిక్‌లో చిక్కుకున్న వాహనదారులు తమ ఆవేదనను సోషల్‌మీడియా ద్వారా వ్యక్తం చేశారు. ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు ఏ మాత్రం పట్టించుకోకపోవడం వల్లే సమస్య జఠిలమయ్యింది.

### ట్రాఫిక్ రద్దీ ఎందుకంటే..

చిలుకూరు బాలాజీ ఆలయంలో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గరుడ ప్రసాద పంపిణీ ఉంటుందని, సంతానం లేని వారు ఈ ప్రసాదం తీసుకుంటే సంతానం కలుగుతుందని, ఈ బ్రహ్మోత్సవాల గొప్పతనం ఇదని, పిల్లలు లేని మహిళలు ఉదయం 8 గంటల వరకు బాలాజీ ఆలయానికి రావాలి.. అంటూ ఆలయ పూజారి సోషల్‌మీడియాలో భక్తులకు తెలిపారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా 5 నుంచి 6 వేల వరకు భక్తులు రావచ్చని బ్రహ్మోత్సవాల నిర్వాహకులు, పూజారులు కూడా అంచనా వేశారు. కార్యక్రమం, భక్తుల రాకపై కూడా స్థానిక పోలీసులకు ఆలయ నిర్వాహకులు సమాచారమిచ్చారు. అయితే, ఈసారి అందరి అంచనాలను తలకిందులు చేస్తూ లక్షలాది మంది భక్తులు తెల్లవారుజాము 3 గంటల నుంచే చిలుకూరు ఆలయానికి క్యూ కట్టారు. దీంతో ఉదయం 6 గంటల వరకే ఔటర్ రింగ్ రోడ్డు అప్పా జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. 8 గంటల వరకు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. స్థానిక పోలీసులు నిద్రలేచి వచ్చే సరికే ట్రాఫిక్ ఎక్కడికక్కడే నిలిచిపోయింది. ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు పరిస్థితితో తలలు పట్టుకున్నారు.

### ఇంత రద్దీ ఊహించ లేదు

శుక్రవారం చిలుకూరుకు ఒకేసారి భారీ సంఖ్యలో భక్తులు వస్తారని ఊహించలేదు. ఆలయ కమిటీ కూడా అంచనా వేయలేదు. ఐదారువేల మంది భక్తులు వస్తారని భావించాం. పెద్ద సంఖ్యలో వచ్చారు. ట్రాఫిక్ రద్దీ ఏర్పడిందనే విషయం తెలియగానే ట్రాఫిక్ సిబ్బందిని అప్రమత్తం చేశాం. ట్రాఫిక్ క్లియరెన్స్ కోసం ప్రత్యేకంగా అక్కడి 150 మంది సిబ్బందిని ఏర్పాటు చేశాం. ప్రజలు ఇబ్బంది పడకుండా చూస్తూనే సమస్యను పరిష్కరించాం.

**- సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ, జోయెల్ డేవిస్**

### ట్రాఫిక్‌లో చిక్కుకొని ఉక్కిరి బిక్కిరి

చిలుకూరు బాలాజీ ఆలయానికి భక్తులు ఊహించని రీతిలో రావడంతో హైదరాబాద్– బీజాపూర్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. ప్రతి నిత్యం హైదరాబాద్‌కు, ఇటు తాండూరు, వికారాబాద్, పరిగి, కర్ణాటకకు వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఉదయమే ఉద్యోగాలు, కళాశాలలు, దవాఖానలకు వెళ్లే వారు ట్రాఫిక్‌లో చిక్కుకొని ఇబ్బంది పడ్డారు. వివాహ వేడుకలకు వెళ్లే వారు సైతం ఈ ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు. ఈ ట్రాఫిక్ జామ్‌తో భక్తులు తమ వాహనాలను జాతీయ రహదారి పక్కన పార్కింగ్ చేసి, ఆలయానికి నడుచుకుంటూ వెళ్లారు.



హైదరాబాద్ - బీజాపూర్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు

### తల్లి మృతి, కూతురికి తీవ్ర గాయాలు

### శంషాబాద్ ఔటర్‌రింగ్ రోడ్డుపై ఘటన

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 19: ఆగి ఉన్న లారీని వెనుక నుంచి దూసుకొచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తల్లి మరణించగా, కూతురికి తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం ఔటర్ రింగ్‌రోడ్డుపై జరిగిన ఈ ఘటన వివరాలను శంషాబాద్ రూరల్ పోలీసు స్టేషన్ ఎస్ఐ నర్సింహారావు తెలిపారు. కర్నూల్ పట్టణానికి చెందిన మాలతి (55), ఆమె కూతురు మౌళికతో సహా ఐదుగురు ఓ కారులో పెద్ద అంబర్‌పేట నుంచి గచ్చిబౌలికి వెళ్తున్నారు. శంషాబాద్ సమీపంలోని ఔటర్‌రింగ్ రోడ్డుపై ఓ లారీ పార్కింగ్ చేసి ఉంది. వేగంగా వెళ్తున్న కారు.. పార్కింగ్ చేసి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న మాలతి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా.. ఆమె కూతురు మౌళిక తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం శంషాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. ప్రమాదంలో కారు దెబ్బతిన్నది. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.



## రూ.3.22 కోట్ల బంగారం పట్టివేత

కవాడిగూడ, ఏప్రిల్ 19: సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న బంగారు ఆభరణాలను సౌత్ జోన్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం అప్పర్ ట్యాంక్‌బండ్ వద్ద దోమల్‌గూడ పోలీసులు ఒక ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేశారు. ఇద్దరు వ్యక్తుల వద్ద 3 ప్లాస్టిక్ బాక్సులతో ఉన్న క్లాత్ బ్యాగ్‌ను పరిశీలించారు. తనిఖీల్లో వారివద్ద రూ.3.22 కోట్ల విలువైన మూడు కిలోలకు పైగా ఉన్న బంగారు ఆభరణాలను లభించాయి. ఆ ఇద్దరు యువకులను ఆభరణాలపై ప్రశ్నించగా.. హిమాయత్‌నగర్‌లోని మహావీర్ చాంబర్‌లో ఉన్న విరించి డైమండ్‌కు చెందిన ఆభరణాలుగా వెల్లడించారు. అయితే, వీటికి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఐటీ శాఖకు అప్పగించినట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

## అనుమతులు లేకుండా ఔషధాల విక్రయం

### ఫిలింనగర్‌లోని క్లినిక్‌లో సోదాలు

బంజారాహిల్స్, ఏప్రిల్ 19: ఔషధ నియంత్రణ మండలి అనుమతులు లేకుండా అడ్డగోలుగా మందులు నిల్వ చేయడంతో పాటు రోగులకు విక్రయిస్తున్న క్లినిక్ నిర్వాహకురాలిపై కేసు నమోదు చేశారు. అధికారుల కథనం ప్రకారం.. రాష్ట్ర వ్యాప్తంగా ఔషధ నియంత్రణ మండలి అధికారులు చేస్తున్న తనిఖీల్లో భాగంగా శుక్రవారం ఫిలింనగర్‌లోని అన్నపురెడ్డి రాజ్యలక్ష్మి నిర్వహిస్తున్న క్లినిక్‌లో కూడా సోదాలు చేశారు. సుమారు లక్ష విలువజేసే 40 రకాల మందులను స్వాధీనం చేసుకున్నారు. గుర్తింపు పొందిన ఫార్మసీలో, వైద్యుల ప్రిస్క్రిప్షన్ ద్వారానే విక్రయించాల్సిన అనేక రకాల యాంటీ బయోటిక్స్, స్టెరాయిడ్స్, అధిక డోసేజీ కలిగిన మందులను రోగులకు ఇస్తున్నట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న మందుల శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించారు. డ్రగ్ లైసెన్స్ లేకుండా మందులు విక్రయించడం, నిల్వ చేయడంతో రాజ్యలక్ష్మిపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## న్యాయవాదులకు ఆరోగ్యకార్డు..

### చైర్మన్ సుదర్శన్‌రెడ్డికి వినతి

నాంపల్లి కోర్టులు, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ): తెలంగాణ న్యాయవాదుల సంక్షేమ నిధి నుంచి కొత్తవారికి ఆరోగ్య భద్రత కార్డులందించాలని తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు బి.కొండారెడ్డి, నాంపల్లి కోర్టుల డైరెక్టర్ అనుముల మహేశ్వర్ శుక్రవారం చైర్మన్ సుదర్శన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఆరోగ్యబీమా సౌకర్యాన్ని 2 లక్షల నుంచి 5 లక్షల వరకు పెంచాలని కోరారు. న్యాయవాదితోపాటు భార్య, ఇద్దరు పిల్లలకు ఆరోగ్య కార్డులందించాలని కోరారు. ఇప్పటి వరకు కొత్త వారికి ఆరోగ్యకార్డులు మంజూరు చేయలేదన్నారు. 2018లో న్యాయవాదుల సంక్షేమ నిధికి మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు వంద కోట్లు కేటాయించారని, ఆ నిధి నుంచి వస్తున్న వడ్డీ ద్వారా న్యాయవాదులకు ఆరోగ్య కార్డులందిస్తున్నారని పేర్కొన్నారు.

## షకీల్ కొడుకు ఉదంతంలో..

### ఏసీపీ , ఇన్‌స్పెక్టర్, ఎస్సైపై సస్పెన్షన్ వేటు..

సిటీబ్యూరో,ఏప్రిల్19 (నమస్తే తెలంగాణ) : జూబ్లీహిల్స్‌లో 2022లో జరిగిన రోడ్డు ప్రమాద ఘటనకు మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రహీల్‌ను బాధ్యుడిగా తాజాగా చేపట్టిన దర్యాప్తులో పోలీసులు గుర్తించారు. ఈ కేసును అప్పుడు దర్యాప్తు చేసిన అధికారులు రహీల్‌ను కాపాడేందుకు కేసును పక్కదోవ పట్టించారన్న విషయం తాజాగా బయటపడింది. ఈ నేపథ్యంలో అప్పటి బంజారాహిల్స్ ఏసీపీ సుదర్శన్, జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై చంద్రశేఖర్‌పై సస్పెన్షన్ వేటు వేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం.

## రాజాసింగ్‌పై సుమోటోగా కేసు నమోదు

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 19: శ్రీరామనవమి సందర్భంగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ నిర్వహించిన శోభాయాత్రకు పోలీసు శాఖ అనుమతి నిరాకరించిందని, నిబంధనలకు విరుద్ధంగా ర్యాలీ నిర్వహించడంతో అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఆయనపై సుమోటోగా కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్ఓ లింగేశ్వరరావు తెలిపారు. ఎమ్మెల్యే రాజాసింగ్, ఆయన అనుచరులు జోగేందర్ సింగ్, బిట్టుపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అనుమతి లేకుండా శోభాయాత్ర నిర్వహించడం, బాణాసంచా కాల్చారని, దీంతో ఆ సమయంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడినట్టు కేసులో పేర్కొన్నారు.

## కొనసాగుతున్న తనిఖీలు

### రూ.14.38 కోట్ల నగదు పట్టివేత

సిటీబ్యూరో, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు గ్రేటర్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా.. ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.14.38 కోట్ల నగదును ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు. రూ.రెండు కోట్ల ఒకలక్ష విలువజేసే ఇతర వస్తువులు, 20,768.42 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు. 196 మందిపై కేసులు నమోదు చేసి, 193 మందిని అరెస్ట్ చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులపై 400 ఫిర్యాదులు రాగా, వాటిని పరిష్కరించినట్టు పేర్కొన్నారు. 263 మందిపై ఎఫ్ఐఆర్ నమోదైనట్టు వివరించారు. 2,914 లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు రోనాల్డ్‌రాస్ తెలిపారు. తాజాగా.. గడిచిన 24 గంటల వ్యవధిలో రూ. 4.33 లక్షల నగదు, రూ.2,440 లక్షల విలువైన వస్తువులను పట్టుకొని, సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.



నామినేషన్ దాఖలు చేస్తున్న కిషన్‌రెడ్డి

## నామినేషన్ దాఖలు చేసిన కిషన్ రెడ్డి, అసదుద్దీన్ ఓవైసీ

సిటీబ్యూరో, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ) : నామినేషన్ దాఖలు ప్రక్రియ నగరంలో జోరందుకుంది. పార్లమెంట్ స్థానాలకు పోటీ పడుతున్న అభ్యర్థులు తమ మద్దతుదారులతో కలిసి నామినేషన్ పత్రాలను సంబంధిత అధికారులకు అందజేశారు. అందులో భాగంగానే శుక్రవారం హైదరాబాద్ కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి సమక్షంలో హైదరాబాద్ లోక్‌సభ ఎంఐఎం అభ్యర్థిగా అసదుద్దీన్ ఓవైసీ నామినేషన్ దాఖలు చేశారు.

### నామినేషన్ దాఖలు చేసిన కిషన్ రెడ్డి

సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా శుక్రవారం సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. సికింద్రాబాద్ మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయన.. జీహెచ్‌ఎంసీ జోనల్ ఆఫీస్ వరకు భారీ ర్యాలీతో వచ్చారు. నామినేషన్ దాఖలు కార్యక్రమంలో కిషన్ రెడ్డి వెంట బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ ఉన్నారు.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**MEDICAL SHOP FOR SALE**

★2 BK.Guda Running Medical shop for Sale near KLN Park (East Gate), Nehrunagar, BK Guda, Hyd. Contact: 9705814142. NT-311988

**GOLD FINANCE**

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328121

**PACKERS & MOVERS**

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

**PEST CONTROL**



★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-327882

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-328116

**OLD AGE HOME**



★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311886

**TOURS & TRAVELS**



★మహదేవ టూర్స్: చార్‌దామ్ యాత్ర 26 మే, దోదామ్ యాత్ర 10 మే, అమర్‌నాథ్ + నవదేవి యాత్ర 2 జులై, అమరనాథ్ + వైష్ణవి 7 జులై, ముక్తినాథ్ యాత్ర 11 జూన్ @ 9908844377. NT-311980

★29/4, 5/5 రామేశ్వరం, అరుణాచలం 22 యా|| *18/5, 8 జ్యోతి, 4 ద్వారకలు, సముద్రంలో శివ లింగాలు. *26/6 చార్‌ధామ్ బద్రీ, కేదార్ 14రో|| *7/9 కాశి, నేపాల్, ముక్తినాథ్ *25/1/2025 గిరిజాదేవి, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య. భాస్కరరావు 9848486847 NT-327893

**PLOT FOR SALE**



★న్యూ గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్‌హౌస్ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే @ నార్కెట్‌పల్లి దగ్గర ఆహ్లాదకరమైన వాతావరణంలో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, గోశాల సౌకర్యంతోపాటు ఎర్రచందనం, పండ్లమొక్కలు మరియు ఆర్గానిక్ కూరగాయలతో 1210 గజాలు (10 గుంటలు) ప్లాట్స్ కలవు. గజం: 2,199/-. సంప్ర: 9666695886. NT-327994

**PLOT FOR SALE**

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ||లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328320

★GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft. రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గరలో All developments‌తో Bank Loan కలదు. Cell: 7075596445. NT-327979

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-311878

★హైదరాబాద్‌కు అతి చేరువలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న NH-65, విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ మెగా వెంచర్, ఆల్ డెవలప్‌మెంట్స్, Ready to Construction, Bank Loan Available. Ph: 9059616468, L.B.Nagar to 35 Km. only Site. NT-340412

★పెద్దఅంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్టు, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేర, సింగరేణి కాలనీలో ప్లాట్లు కొనబడును/అమ్మబడును. No Brokers. 9553973999/6303049720. NT-311971

★Foxconn కంపెనీ RR Dist కలెక్టరేట్ కు అతి దగ్గరలో 25 ఎకరాల HMDA & RERA అప్రూవ్డ్ ప్లాట్లు, క్లబ్ హౌజ్ కలవు. స్పాట్ రిజి||, లోన్స్ కలవు. ఫోన్: 8978470361. NT-340422

★బీబీనగర్ to అనంతారం, కీసర & ECIL 100 ఫీట్ రోడ్‌కు LRSతో రెసిడెన్షియల్ ప్లాట్లు నియర్ AIIMS & RRR గ|| కే|| 4,000/- మాత్రమే. స్పా||రి||: 9032677876. NT-320389

★VIJAYAWADA HIGH WAY HMDA & RERA APPROVED FULLY DEVELOPED VILLA OPEN PLOTS 50ACRES BEFORE IN CHOUTPAL UNDER MUNICIPALITIE Call: 9989032598 NT-327997


**FARM PLOTS FOR SALE**

★GBR గ్రూప్ వారి అద్భుతమైన ఆఫర్: కే|| 6,999/- VIJ హైవే రామోజి ఫిలింసిటీ దగ్గరలో L.B.నగర్ నుండి 28 కి.మీ.లో సైట్ కలదు. గే||ఆ||డె|| విత్ ఫ్రూట్స్ ప్లాంటేషన్ (17 రకాలు). Ph: 9989032598. NT-319748

**LAND FOR SALE**

★మామిడి మొక్కలతో వ్యవసాయ భూమి అమ్మబడును. 5 గుంటలు, 10 గుంటలు, 1/2 ఎకరం, ఎకరం లభించును. 1 గుంట-550000/-. సంప్ర: 7989747927 NT-328124

**HOUSE FOR SALE**



★పటాన్ చెరువు దగ్గర ఇంద్రేశంలో 144 చ||గ||లో రెడీ టూ ఆక్యుపై, 2BHK ఇండిపెండెంట్, కొత్త ఇల్లు అమ్మకమునకు కలదు (ఖరీదు 92 లక్షలు). 9390024158, 9381562113. NT-328317

**HOUSE FOR SALE**

★G+1 Independent House 110 Sq.Yds, G+2 BHK, 1st Floor 3 Rental Portion @ Subash Nagar, Jeedmetla, Suchitra. Cont: 6300279640. NT-311894

★KUNTLOOR, GVR Colony, Beside Central Nursery, N/F, 2 BHK Inde House sale, all amenities. 30 Feet Road. 100 % Vastu. 70 Lakhs Negot : 8688813460 NT-311824

**HOUSE FOR SALE OR RENT**

★Independent House for Sale and Rent with All Eminities at Banjara Hills. Contact: 9000755155, 7013188948. NT-327876

**FLAT FOR SALE**

★Jeedimetla, TSIIC Colony, 2 & 3BHK, 1000-1550Sft, GYM, Function Hall,Play Area,Ready 2 Occupy 9989225665, 8790738313. NT-311896

**WANTED**

jobs Apply Now!

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ చేయుటకు Executives (M) Insurance Agents, రిటైర్డ్ ఎంప్లాయిస్, హౌస్‌వైఫ్స్ Any Business Persons, Students, Agents (పార్ట్ /ఫుల్ టైమ్) కావలెను. Fixed Salaries, Commissions, Incentives & Foreign Trips. Ph: 7355469999 / 8143111155. NT-1215

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ఉప్పల్ నందు మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ / ఎగ్జిక్యూటివ్స్ / టెలికాలర్స్ అర్జెంటుగా కావలెను. మంచి కమీషన్ & ఇన్సెంటివ్స్ కలవు. 7702282121 / 9966411131. NT-328117

★Drivers, Ayahs, Sisters, DMOs, Gynec, Specialists Sreedhar Kidney ivf Polyclinics, Mehidipatnam Gachibowli. Ph: 9000031893, 9059343005, 9848030473 NT-311893

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు రూ. 25,000/- సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-00230

★అర్జెంటుగా (తెలుగు) మాట్లాడే టె||కాలర్, సే||గార్డ్స్, హౌస్ కీపింగ్ M/F స్టాఫ్ కావలెను. Qly: 10th-P.G. జీ: 15K-25K. స్పాట్ జాయినింగ్ (ఆల్ ఏరియాస్). ఫోన్: 6309433980, 7396900132. NT-327998

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K.Ph: 9640258899/9640468899 NT-311829-All

**SECURITY GUARDS & DRIVERS**

★ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయడానికి సెక్యూరిటీ సిబ్బంది పురుషులు మరియు స్త్రీలు కావలెను 12 గంటలు జీతం: 13K to 14K మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్స్ కావలెను. 16K జీతం. మదినగూడ, చింతాల్, బీఎన్ రెడ్డి, ఎస్ రావు నగర్. ఫోన్: 8500199996. NT-327891

**CHANGE OF NAME**

★I, Rekha Gandla W/o. Gandla Srinivas R/o. H.No. 13-2-539, Rahimpura, Puranapool, Hyderabad. 500006, T.S. Before Marriage My Name P. Sheshi Rekha D/o. P R Krishna Murthy After Marriage Changed My Name as Rekha Gandla W/o. Gandla Srinivas For All Records Purpose. NT-787

★I, Gubbala Chandrasekhar R/o Hno: 8-3/12/12/3/4 Pno:22/a Nsl Colony Market Road Ameenpur Hyderabad 502032 have changed my minor son's name from Gubbala Tejavardhan Shanmukh to Gubbala Tejendra Shanmukh NT-10796

★I, ASHALA ADITYA S/o. JANARADHAN REDDY JAMBULA H.No. 3-12-53/ BN, Flat No. 511, 5th Floor, Balaji Nagar, Mansoorabad, Rachakonda, Ranga Reddy district-500070. Ph. 7686845143. Changed My Name As JAMBULA ADITYA NT-340426

**LOST**

★I, SHAIK IQBAL MOHAMMED r/o 7-31/3A, Hydershah Kote has lost registered deed of sale document no. 5204 of 1991 and 6017 of 1991 while I was travelling from my residence towards Mehdipatnam. If found, please contact 9396696606 NT-328331

★I, CHINNI VAMSHEEDHAR S/o. C. BAL REDDY, R/o. F.No.502, Harideep Block, Pocharam Municipality, Ghatkesar, Medchal-Malkajgiri Dist.Ts. have lost my "ORIGINAL SALE DEED DOCUMENTS No's :24695/2021, 24696/2021 & 24698/2021 While Traveling From Pocharam to Ghatkesar. if Found Anyone pls Call.9908088424 NT-311895

★I, MOHAMMED AMEERUDDIN S/o MOHAMMED IMAMUDDIN R/o. 13-4-395/B, ASIFNAGAR, HYD-TS. HAVE LOST MY PASSPORT NO. R5303710, while traveling From Langer house to karwan on 26-02-2024 Ph:- *9346855054* NT-311990

★I, Swetha Singade W/o. Arun Kumar, R/o. H.No. 17-1-386/1/25, Keshavanagar Colony, Champapet, Hyderabad-79. I lost my original link document No. 5423/1997, Dt: 12-11-1997 while traveling from Saidabad to my home on 12-11-2023, if anyone find pls call: 9700301548. NT-334503

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజీగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205